నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి



స్థానికులతో మాట్లాడుతున్న కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో మంగళవారం సంక్షేమ సంఘం నేతలు, వివిధ కాలనీల ప్రజలు ఆయనను కలిసి సమస్యలను వివరించారు. అనంతరం పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మాజీ కార్పొరేటర్

కుత్బుల్లాపూర్: పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిదని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. చింతల్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం గాజులరామారం డివిజన్‌కు చెందిన తాళ్లపల్లి అక్షయకు రూ.2 లక్షలు, సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన సుజిత్‌కుమార్ ఝాకు రూ. 2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, విజయ్‌రాంరెడ్డి, కస్తూరి బాలరాజు, కమలాకర్, లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు కనిపించే దేవుళ్లు

- ఘనంగా వైద్యుల దినోత్సవం
- పలువురికి సన్మానం



డాక్టర్ లక్ష్మీపూర్ణిమకు జ్ఞాపికను అందజేస్తున్న విద్యార్థులు

జగద్గిరిగుట్ట: వైద్యులు కనిపించే దేవుళ్లని పలువురు అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులను సన్మానించారు. జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని కార్యాలయంలో వైద్యులను సన్మానించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీనివాసరాజు, రవికుమార్, నిరంజన్ రెడ్డి, రాము, శోభన్ బాబు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో..

హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మగ్దూంనగర్‌లో వైద్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు తూటీ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మనకు జన్మనిచ్చేది తల్లి అయితే, పునర్జన్మ ఇచ్చేది వైద్యులని అన్నారు. డాక్టర్ సత్యనారాయణ(రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్), బస్తీ దవాఖాన డాక్టర్ శృతి, విద్య, ఫిజియోథెరపిస్ట్ జాహ్నవి గంగవరపు, డాక్టర్ శోభన్ బాబులను సన్మానించారు. కార్యక్రమంలో మధుబాబు చికిలే, శ్రవణ్ కుమార్, దేవి, సాజిత్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీపీఎస్ ఒలంపియాడ్‌లో..

కుత్బుల్లాపూర్: చింతల్ వేంకటేశ్వర నగర్‌లోని బీపీఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో చైర్మన్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీపూర్ణిమకు జ్ఞాపికను అందజేశారు. డాక్టర్ లక్ష్మీ పూర్ణిమ స్కాట్లాండ్‌లో ఎంబ్రియాలజీలో ఎంఎస్ పూర్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమల, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీ సూపర్ స్పెషాలిటీలో..

సుభాష్‌నగర్: బహదూర్‌పల్లిలోని ఎస్వీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరం అనంతరం దాతలకు సన్మానం చేసి ఫ్యామిలీ హెల్త్ కార్డుల పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా పేట్‌బషీరాబాద్ సీఐ విజయవర్ధన్, దుండిగల్ ఎస్ఐ శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ శ్రీరామ్, అంజనిపుత్ర బ్లడ్ సెంటర్ నిర్వాహకులను అభినందించారు.



మగ్దూంనగర్‌లో వైద్యులను సన్మానిస్తున్న సభ్యులు

విద్యార్థుల వివరాలను నమోదు చేయాలి

ఎంఈఓ జెమినికుమారి

జీడిమెట్ల: ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి వివరాలను యూడైస్ ప్లస్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎంఈఓ జెమినికుమారి సూచించారు. మంగళవారం సూరారంలోని సీఎంఆర్ స్కూల్‌లో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లతో యూడైస్ ప్లస్ పోర్టల్ పెండెన్సీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ అయ్యన్న యూడైస్ ప్లస్ యొక్క విధానాలను వివరించారు. కుత్బుల్లాపూర్ మండలంలోని ప్రైవేట్ స్కూళ్లు యూడైస్‌ప్లస్ పోర్టల్ నమోదులో వెనుకంజలో ఉన్నారని తెలిపారు. వీలైనంత త్వరగా నమోదు కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సూచించారు. విద్యార్థుల నమోదుతో పాటు పాఠశాలలో పని చేస్తున్న టీచర్స్ వివరాలు, సదుపాయాలను పోర్టల్‌లో తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. కార్యక్రమంలో రమేష్, సీఎంఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్, వినోద్ జాదవ్, మహేష్‌కుమార్, కరస్పాండెంట్లు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్.. మూతలు నిల్!



రాంరెడ్డినగర్‌లో ..

జీడిమెట్ల: భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లపై విరిగిపోయినా మూతలను ఏర్పాటు చేయడంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. డివిజన్‌లోని రాంరెడ్డినగర్, వెంకటాద్రినగర్‌లోని నాలుగుచోట్ల భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోళ్లపై మూతలు విరిగిపోయి నెల రోజులు కావస్తుంది. మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. అసలే వర్షాకాలం తీవ్ర వర్షం కురిసినపుడు స్థానికులు చూసుకోకుండా నాలాలో పడి గాయాలపాలైతే బాధ్యత ఎవరు వహిస్తారని స్థానికులు మున్సిపల్ సిబ్బందిని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది పట్టించుకుని భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్‌పై మూతను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



వెంకటాద్రినగర్‌లో..

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేం



కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

చింతల్: నగర సుందరీకరణలో పారిశుద్ధ్య కార్మికుల ప్రాధాన్యత ఎంతో ఉందని లార్డ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం చింతల్ గణేష్ నగర్‌లోని లార్డ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి ఆధ్వర్యంలో లార్డ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో డాక్టర్ సాయి మానిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లార్డ్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కోశాధికారి సాయి లక్ష్మి, సెక్రటరీ స్రవంతి, అగస్త్యనంద, లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి సభ్యులు సుజాత, సుష్మ, కుసుమ, సాయిలక్ష్మి, పారిశుద్ధ్య కార్మికులు, శానిటేషన్ సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న సంక్షేమ సంఘం నేతలు

దుండిగల్: మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అభివృద్ధి పనులను చేపట్టడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ కాలనీల సభ్యులు ఆయనను మంగళవారం కలిశారు. సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగనున్న బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలు అందజేశారు.

సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ విప్ వివేకానంద్



ఎమ్మెల్యేతో నూతన కార్యవర్గం

కుత్బుల్లాపూర్: సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ విప్ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన పాండు బస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు మంగళవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. పాండు బస్తీ అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్‌కుమార్, కమ్మెలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి



మొక్క నాటుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

నిజాంపేట్: మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బంజారా సేవా సంఘం కమిటీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర నాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జగదంబ మాత ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ నివాసి సీహెచ్ శ్రీనివాసరావుకు రూ.2.50 లక్షల ఎల్వోసీని అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బుద్దే శ్రీనివాస్ రావు, నాయకులు మల్లికార్జున్, వాసుదేవ్, ప్రవీణ్ లడ్డు, సంజీవరెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాసులు, బంజారా కమిటీ సభ్యులు రాములు నాయక్, రాజు నాయక్, పరమేష్ నాయక్, సంతోష్ నాయక్, తుకారాం నాయక్ పాల్గొన్నారు.

పార్కుస్థలాన్ని సంరక్షించాలి

నిజాంపేట్: బాచుపల్లి సర్వే నంబర్ 58, 59లో బ్లాక్ డైమండ్ కాలనీ హెచ్ఎండీఏ అనుమతి ఉన్న లే అవుట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని, ఆ పార్కులను సంరక్షించాలని ఆకుల సతీష్ కోరారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులకు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. పిస్తా హౌస్ వెనుకవైపు దాదాపు 200 గజాలపై చిలుకు గల పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి చిన్న చిన్న నిర్మాణాలు చేశారని, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కోట్లాది రూపాయల విలువగల పార్కు స్థలం అన్యాక్రాంతం అవుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తక్షణమే పార్కు స్థలంలో చిన్న చిన్న షెడ్ల నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా అందులో నివాసం ఉంటున్న వారిని తక్షణమే ఖాళీ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, ఆమలేశ్వరి, చందు, ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.